# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 110 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 18 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున 2 కోట్ల విరాళం

విజయవాడ, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)


ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుపున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## పార్టీ మారినట్టు ఎలాంటి
# ఆధారాలు లేవు

### ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

### తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే

### అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు





హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)

ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ

..మిగతా 2లో



# స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)

ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి
# అరుదైన గౌరవం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)

భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళ వారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నాన న్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు

# ఆధార్ డేటా సురక్షితం

### పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు.




## శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు రాష్ట్రపతి



### ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికా రు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిం చారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమల గిరి, కార్కానా ప్రాంతాల్లో ..మిగతా 2లో

# ముగిసిన పంచాయితీ పోరు

### మూడో విడతలో పలు చోట్ల స్వల్ప ఘర్షణలు

### ఉదయం నుంచే క్యూలో నిలబడ్డ ఓటర్లు

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)

తెలంగాణలో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. గ్రామాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రానుపోను కిరాయి డబ్బులు ఇచ్చి రప్పించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అవకాశం కల్పించారు. కాగా, మొదటి, రెండో విడతల ఎన్నికల మాదిరిగానే మూడో విడత తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా కొనసాగాయి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది. పోలింగ్ బూత్‌లో ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ పోలింగ్ ఏజెంట్లపై కాంగ్రెస్ పార్టీకి చెందినవారు దాడికి పాల్పడ్డారు. తమకు ఓట్లు



వేయాలంటూ కాంగ్రెస్ ఏజెంట్లు పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తుండటంతో బీఆర్ఎస్ ఏజెంట్లు వారిని ..మిగతా 3లో

# రాజేంద్రనగర్‌లో డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయం




రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

### మైనార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం హిందూ డివిజన్ల విచ్ఛిన్నం

### రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ భారీ ధర్నా - ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.

### ఎంఐఎం పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ కుట్ర - బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, డిసెంబరు 17(నమస్తే ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజన అత్యంత అస్తవ్యస్తంగా, రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందని నిరసిస్తూ, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నాను ఉద్దేశించి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హిందువులు అధికంగా నివసించే ప్రాంతాలను కావాలని మైనార్టీ ప్రాంతాలతో కలిపి, ఎంఐఎం పార్టీకి రాజకీయంగా లబ్ధి చేకూర్చేలా డివిజన్ల మ్యాపింగ్ చేశారన్నారు, కేవలం ఎంఐఎం అభ్యర్థులు జిహెచ్ఎంసి ఎన్నికల్లో సులభంగా గెలిచేలా తెరవెనుక చీకటి ఒప్పందాలు చేసుకుని ఈ విభజన ప్రక్రియను చేపట్టారని,నిబంధనలకు విరుద్ధంగా, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా మైనార్టీ డివిజన్లను పెంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఈ అశాస్త్రీయ విభజనను నిలిపివేసి, నిష్పక్షపాతంగా డివిజన్ల ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,గోల్కొండ - గోషామహల్ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్ గారు, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సాబాద విజయకుమార్, అడికే జనార్ధన్, మేకల వనితా దామోదర్ రెడ్డి, సరిత రెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత, అంబిక, రాజు పహిల్వాన్,డివిజన్ల అధ్యక్షులు గోదా పాండు యాదవ్, సూర్ రెడ్డి, వినయ్ రెడ్డి, సులిగే వెంకటేష్, రామారావు, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, రావుల జగన్, రాజశేకర్ రెడ్డి, నిఖిల్,మన్మోహన్ రెడ్డి, వెంకటరమణ, రాంబాబు,గడ్డం నవీన్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటాపురం డివిజన్ భూదేవిలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## భూదేవి నగర్ లోని పార్క్ అందరికీ ఉపయోగకరంగా మారింది:

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):- భూదేవి నగర్ లోని పార్కు అన్ని కాలనీలో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్‌లో ఆటో స్టాండ్ సమీపంలో అభివృద్ధి చేసిన పార్క్‌తో పాటు పార్క్‌లో రూ.17 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూదేవి నగర్ తో పాటు పరిసర కాలనీల ప్రజలకు ఈ పార్క్ ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ముఖ్యంగా వాకింగ్, వ్యాయామం కోసం ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాలనీవాసులకు ఆయన సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, సురేష్, జనార్ధన్, స్థానిక కాలనీవాసులు వాసులు రామ్ రెడ్డి ,బాబురావు , సత్యనారాయణరెడ్డి చంద్రారెడ్డి, సురేష్ రెడ్డి , శ్రావణ్ కుమార్, ఆర్టికల్చర్ అసిస్టెంట్ భాస్కర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా: రాజ్ జితేంద్రనాథ్.




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):- మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. బుధవారం డివిజన్ అభివృద్ధిలో భాగంగా10 లక్షల వ్యయము తో డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేసిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లమ్మ టెంపుల్ దగ్గర మసీద్ గల్లి లో డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అక్కడి ప్రజలు బోర్వెల్లులు పనిచేయడం లేదని అక్కడక్కడ విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాము, బాల్ రెడ్డి, శ్రీనాథ్, రమేష్, ఆనంద్, రేవతి నాయకులు సురేందర్ రెడ్డి బొబ్బిలి లడ్డు, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, దిడ్ల స్వామి, నవీన్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆదిత్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్‌లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):- అయ్యప్ప మాల ధరించిన ప్రతి ఒక్కరు కఠోరమైన దీక్షలో ఉంటారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్ స్వామి వారి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించి కఠోరమైన దీక్షలో కొనసాగుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్ లతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలోయాదగిరి గౌడ్ కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, రాజేందర్, విజయ్ శేఖర్, మహేందర్ ,శరణగిరి, శోభన్ బాబు, సురేష్, మోసిన్, అరుణ్, ప్రశాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సురేష్ ,తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు.



కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులను సన్మానిస్తున్న పార్టీ నాయకులు

## సర్పంచులు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

### కాంగ్రెస్ నేతలు కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్‌చెరు, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం): నియోజకవర్గ పరిధిలో ఇటీవల ముగిసిన పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఘనంగా పౌర సత్కారం నిర్వహించారు.పటాన్ చెరు, గుమ్మడిదల మండలంలోని గ్రామ పంచాయతీలకు మొదటి విడత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులు సర్పంచులుగా విజయం సాధించగా సర్పంచులతో పాటు వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆయన సతీమణి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూమొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గెలిచిన కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుపోవాలని,అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అని గుర్తు చేశారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో వారందరి సేవ వెలకట్టలేనిదని, మీతో పాటు తాము కూడా గ్రామాల ప్రగతే లక్ష్యంగా నిరంతరం పని చేస్తామన్నారు. ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.




సమావేశంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ లలితా దేవి

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పక్కాగా అమలు చేయాలి :

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి

**బుద్వేల్, డిసెంబరు 17(నమస్తే ఉదయం) :**

చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లాలోని అల్ట్రా సౌండ్ /స్కాన్ కేంద్రాల పనితీరు చట్టపరమైన నిబంధనల అమలు, లింగ నిర్ధారణ నిరోధానికి తీసుకుంటున్న చర్యలపై, జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ కే లలిత దేవి అధ్యక్షతన విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా లలితాదేవి మాట్లాడుతూ...నిబంధనకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.సమావేశం లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ల ఏర్పాటుకు 19 దరఖాస్తులు వచ్చాయని, రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు 20 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రెన్యూవల్ దరఖాస్తులు కమిటీ ముందు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అన్ని దరఖాస్తులు పి సి పి ఎన్ డి టి చట్టంలోని నిబంధనల ప్రకారం పరిశీలించి అనుమతికి జిల్లా స్థాయి కాంపిటెంట్ అథారిటీ కి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రతిపాదనలు పంపించామని చెప్పారు.పి సి పి ఎన్ డి టి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వంటి అక్రమ చర్యలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డాక్టర్ వినోద్, డాక్టర్ రాకేష్, డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి : డిశంబర్ 17 ( నమస్తే ఉదయం)మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని సీఆర్ ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ తోపాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. విజేతలకు సీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సమావేశం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు బహుమతులను అందచేశారు. సాయిబాబా, రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత ఆరోగ్యం అలంకరణల మేళవింపే ముగ్గులున్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందని పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయని అవేదన వ్యక్తి చేశారు. నేటి యువతలో మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కొనసాగించేందుకు పోటీలను నిర్వహిస్తున్నమన్నారు. ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయని. చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయని వివరించారు. ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక శ్రమతో పనిచేయవలసి ఉంటుందని ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలుపుతున్నారని గుర్తు చేశారు. కావున ప్రతి మహిళ ప్రత్యేకించి సంక్రాతి నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేస్తారని వివరించారు. పోటీలలో విజేతల ఎంపికలో సీఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన జడ్జగా వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో 75 మంది విద్యార్థినులు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు వి. లలిత, వంక లక్ష్మి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 16 (నమస్తే ఉదయం): బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీకి చెందిన సత్యం చారి(38) అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. అతనికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత 25 సంవత్సరాలుగా బొల్లారంలోనే నివసిస్తున్న సత్యం చారి నిరుపేద కుటుంబానికి చెందినవారు. భార్యాభర్తలు కూలీ పనులు చేస్తే గాని వారి పూట గడవని దయనీయ పరిస్థితి. ఇంటి యజమాని ఈ అకాల మరణంతో అంత్యక్రియల నిర్వహణకు కూడా డబ్బు లేక ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బాలాజీ నగర్ కాలనీ వాసులు వెంటనే బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి సాయం చేయమని విజ్ఞప్తి చేశారు. వారి విన్నపంపై స్పందించిన ఆనంద్ కృష్ణారెడ్డి దివంగత సత్యం చారి భౌతిక దేహాన్ని చూసి చలించిపోయారు. వెంటనే ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆనంద్ కృష్ణారెడ్డి ఉదారతపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. “బంధువులు, సొంత కుటుంబ సభ్యులు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో, నిజంగా పేదవాళ్లు చనిపోతే ముందుకు వచ్చి సాయం చేస్తున్నారని కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డిని అభినందించారు.

## పార్టీ మారినట్టు ఎలాంటి ఆధారాలు లేవు

**మొదటి పేజీ తరువాయి...**

మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది.

# దేవరుప్పుల సర్పంచ్‌గా పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ ఘన విజయం



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(నమస్తే ఉదయం ): జిల్లా లోని దేవరుప్పుల మండల కేంద్రం లో కాంగ్రెస్ రెబల్ ఇండిపెండెంట్ అభ్యర్థి గా పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ పోటీచేసి భారీ మెజారిటీ తో గెలుపొందారు.

## ఆలయ నిర్వాహణ
# గాలికొదిలేసిన అధికారులు

**జమ్ములమ్మ ఆలయ ప్రాంగణంలో పందుల స్వైర విహారం...**

**తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న భక్తులు..**

**పట్టించుకోని పాలకమండలి , దేవాదాయశాఖ ఆధికారులు**



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్17 (నమస్తే ఉదయం)నడిగడ్డ ఇలవేల్పుగా కొలువుదీరిన జమ్మిచేడు శ్రీ జములమ్మ ఆలయ ప్రాంగణంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందులు స్వైర విహారం కారణంగా భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆలయ ప్రాంగణంలో ఎక్కడ చూసినా పందులు సంచరించడంతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఆలయ అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని భక్తులు వాపోతున్నారు. మడి స్నానాలు చేసి ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారని దర్శించుకుని ఆలయం చూట్టు ప్రదక్షిణలు చేసే సమయంలో గుంపులు గుంపులుగా పందులు సంచరించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఇలా పందులు స్వైర విహారం చేస్తుంటే ఆలయ పాలకమండలి, దేవాదాయ శాఖ ఆధికారులు ఏమీ చేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. దేవాదాయ ఆధికారలు వెంటనే స్పందించి పందుల బెడదకు చర్యలు చేపట్టాలని భక్తుల డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి పథకంపై కేంద్రం కుట్రలు తగవు

**గాంధీని అగౌరపర్చే ప్రయత్నం చేస్తే సహించం**

**ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర**

**కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**



కొత్తకోట, డిసెంబర్ 17(నమస్తే ఉదయం)మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేసే చర్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చేందుకే ప్రభుత్వం కుట్రలు పడుతుందని పేరు మార్పు పై కేంద్ర ప్రభుత్వం లోకసభలో బిల్లును ప్రవేశపెట్టడం ప్రభుత్వ వైఖరి సరైంది కాదని విమర్శించారు. 2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టేముందు ఏ ఒక్క జాతీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించలేదని ఆయన గుర్తు చేశారు. ఈ పథకం లక్షలాదిమంది గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా పనిచేస్తుందని కోవిడ్ 19 సమయంలో కూడా ఆర్థిక వలయంగా పనిచేసేది అని ఆయన వివరించారు. కేంద్రం 60% రాష్ట్రం 40% నిధులు భరించాలని నిబంధనలతో ఉపాధి పథకంలో రాబోయే రోజుల్లో రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందన్నారు. ఉపాధి హామీ పేరు మార్పు విరమించుకోవాలని ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే అవుతుందని ఆయన ఆరోపించారు. ఆయన వారసత్వాన్ని అగౌరవ పరిచి అవమానించే ప్రయత్నం చేయొద్దని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గడిచిన గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకే బిజెపి ప్రభుత్వం కుట్రలో భాగంగానే తీరు మార్పుతో తొలి అడుగు వేశారని ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం పక్కకు జరగాలని కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. గతంలో గ్రామ పంచాయతీలు ఉపాధి హామీ పథకం కింద పని చేయించేవెన్నీ, కొత్త బిల్లుతో ఆ హక్కులను దూరం చేస్తుందని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం పేర్లు మార్చడంలో నిమగ్నమై ఉన్నట్లుగా కనిపిస్తుంది. గతంలో ఉన్న కేంద్రం 90 శాతం రాష్ట్రాలు 10 శాతం బడ్జెట్ ఖర్చులు ఉండే విధంగానే ఉండాలని డిమాండ్ ఈ. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. పేదల ఉపాధి హక్కులను బలహీనపరిస్తే ఈ ప్రజా వ్యతిరేక బిల్లును కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి ఢిల్లీలో ఉండే పార్లమెంటు దాకా తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తామని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




గ్రేటర్ కమీషనర్ ఆర్ వీ కర్ణన్ కు వినతి పత్రం అందచేస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

# శివరాంపల్లి బస్తీని సులేమాన్ నగర్ డివిజన్‌లో కలుపవద్దు

**కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్**

బుద్వేల్, డిసెంబరు 17 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ లో ఉన్న శివరాంపల్లి బస్తీని ని సులేమాన్ నగర్ డివిజన్ లో కలుపవద్దని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయ ప్రకాశ్ కోరారు. ఇదే విషయమై బుధవారం గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలసి వినతి పత్రం అందజేశారు. రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్న తాను శివరాంపల్లి బస్తీలోనే ఉంటానన్నారు. తాను తిరిగి కార్పొరేటర్ గా పోటీ చేయాలని బావించి రూ. 75 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జరిగిన డివిజన్ల విభజన లో శివరాంపల్లి ని రాజేంద్రనగర్ డివిజన్ లోనుంచి తీసి వేసి సులేమాన న్గర్ డివిజన్ లో కలిపారని ఇది సమంజసం కాదన్నారు. ఉప్పర్పల్లి ప్రాంతంలో కొంత బాగాన్ని హైదర్ గూడ డివిజన్లో కలి పారని, ఇది కూడా కరెక్టు కాదన్నారు. ఎంతో ఖర్చు చేసి డివిజన్ ను అభివృద్ధి చేసుకుని వచ్చే ఎన్నికలలో తిరిగి కార్పొరేటర్ గా పోటీ చేద్దామని అనుకుంటే తన డివిజన్లోనుంచి రెండు ప్రాం తాలను ఇతర డివిజన్లో కలిపారన్నారు. దీనిపై అధికారులు పనరాలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో ఓటు వేసిన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(నమస్తే ఉదయం): జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ జిల్లా లోని దేవరుప్పుల మండలం, మాధపురం తూర్పు తండా తన స్వంత గ్రామంలో ఓటు వేశారు.

# కడవెండి గ్రామ సర్పంచ్ (మహారాజ్)గా భాషిపాక రాములు

**బిఆర్ఎస్ మళ్లీ తన ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టింది**

**439 భారీ మెజారిటీ తో గెలుపు**




జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం) : జిల్లాలోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామ సర్పంచ్ (మహారాజ్) గా బాహిపాక రాములు 439 భారీ మెజారిటీ తో గెలుపొందారు. 9మంది బిఆర్ఎస్ పార్టీ నుండి, కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు వార్డ్ సభ్యులగా గెలుపొందారు. 12 వార్డ్ సభ్యులకు గాను 1 వ వార్డ్ నుండి బస్వా అజయ్, 2 వ వార్డ్ నుండి నీలసర్ప అంజమ్మ -ప్రభాకర్, 3 వ వార్డ్ నుండి భాషిపాక అనూష-సతీష్, 4 వార్డ్ నుండి భాషిపాక కుమారస్వామి, 5 వార్డ్ నుండి పడమటింటి బాలనర్సయ్య, 6 వ వార్డ్ నుండి సీతల రజిత-గట్టయ్య, 7 వ వార్డ్ నుండి కాషబోయిన లక్ష్మి-నగేష్, 8 వ వార్డ్ నుండి మరసాని శ్రీను, 9 వ వార్డ్ నుండి పడకంటి ఆంజనేయులు, 10 వ వార్డ్ నుండి నక్క రేణుక-కొమురయ్య, 11 వ వార్డ్ నుండి సుడిగెల స్వప్న-ఐలయ్య, 12 వ వార్డ్ నుండి సుడిగెల మహేష్ లు గెలుపొందారు. 2001వ సంవత్సరంలో కెసిఆర్ మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కడవెండి ప్రజలు ఉద్యమం స్ఫూర్తి రగల్చి మొదటి సారిగా బిఆర్ఎస్ జెండాను కడవెండిలో ఎగర వేసి ఎంపీటీసీగా చింత రాంనర్సయ్యను, సర్పంచ్ గా పడమటింటి కొమురయ్యను గెలిపించి కడవెండి పోరాట స్ఫూర్తి ని మలి దశ తెలంగాణ ఉద్యమా నికి అందించిన ఘనత ఈ గ్రామ ప్రజలది. ఇప్పుడు జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి భాషిపాక రాములుకు పట్టం కట్టి మరోసారి కడవెండి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని అందించింది.






అత్తాపూర్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షో రూమ్ ను ప్రారంభిస్తున్న సినీ నటి శ్రీనిధి శెట్టి, ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ ఎం సంగీత

# అత్తాపూర్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌ను ప్రారంభించిన సినీ నటి శ్రీనిధి శెట్టి

బుద్వేల్ డిసెంబరు 17 (నమస్తే ఉదయం) : హైదరాబాద్ నా పుట్టిళ్లు లాగా బావిస్తానని సినీ నటి శ్రీనిధి శెట్టి అన్నారు. అత్తాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ ను బుధవారం సాయంత్రం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, అత్తా పూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ లతో కలసి ఆమె ప్రారంభించారు. బంగారం అభరణాలను చూపిస్తు ఆమె సందడి చేశారు. హైదరాబాద్ లో ఉంటే బెంగుళూరులో ఉన్న అనుభూతి కలుగుతుందన్నారు. హైదరాబాద్ లో 17వ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ లో 25వ షోరూమ్ గా అత్తాపూర్ షోరూమ్ నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, అత్తాపూర్ లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ నూతన షోరూమ్ ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ రిటైల్ హెడ్ సిరాజ్, జోన్ హెడ్ షరీజ్.కె. తెలంగాణ జోన్ హెడ్ షానిబ్ , వివిధ పార్టీల నాయకులు ఎం కొమురయ్య, సులిగె వెంకటేష్, జయానంద రెడ్డి, కాడెం సుధాకర్, సర్ఫరాజ్ సిద్ధిఖీ, మిద్దెల సురేందర్ రెడ్డి, రమాదేవి, రావుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలు సజావుగా జరిగేలా విధులు నిర్వహించిన వారందరికీ ధన్యవాదాలు

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



పటాన్ చెరు, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం): సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు, శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# ముగిసిన పంచాయితీ పోరు

**మొదటి పేజీ తరువాయి...**

అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. దీంతో నలుగురు గాయపడ్డారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అస్మత్‌పూర్‌లో ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో సర్పంచ్ అభ్యర్థి సహా పలువురు గాయపడ్డారు. పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి ఏకంగా పోలింగ్ కేంద్రం వద్ద కుర్చీ వేసుకు కూర్చున్నారు. ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు.

# శేక్ పల్లి గ్రామ సర్పంచ్‌గా వెంకటలక్ష్మమ్మ ఖగనాథ్ రెడ్డి

**ఐదోసారి సర్పంచ్ గా విజయం సాధించిన స్వర్గీయ ఖగనాథ్ రెడ్డి కుటుంబం**

**గ్రామ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయఖగనాథరెడ్డి**



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్17(నమస్తే ఉదయం)ఎర్రవల్లి మండల పరిధిలోని శేక్ పల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వెంకటలక్ష్మమ్మ ఖగనాథ్ రెడ్డి 92ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 8 వార్డులకు గాను 7వార్డులు సర్పంచ్ అభ్యర్థి వెంకటలక్ష్మమ్మ ప్యానెల్ విజయం సాధించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు బలపరిచిన సర్పంచ్ ప్యానెల్ విజయం సాధించడంతో గ్రామంలో సంబురాల్లో మునిగి తేలారు. గ్రామ సర్పంచ్ గా ఐదుసార్లు స్వర్గీయ కఘనాథ్ రెడ్డి గెలుపుతో గ్రామ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు.

# వేముల గ్రామ సర్పంచ్‌గా డి.రాజు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(నమస్తే ఉదయం) తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా బుధవారం మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ .. ఒంటి గంటకు ముగిసింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియను కొనసాగించారు. ఎర్రవల్లి మండలం పరిధిలో వేముల గ్రామ సర్పంచ్ గా ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి డి.రాజు 386 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా డి.రాజు మాట్లాడారు. నన్ను నమ్మి నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.



డివిజన్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి...

# మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):- మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 20 లక్షల రూపాయల వ్యాయంతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్ లో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులు చేపట్టామన్నారు. బాబానగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీలో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి కాప్రా సర్కిల్ ఏఈ శ్రవంతి, స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, నెమలి రవి, రాపోలు సతీష్, కుంటి కృష్ణ, జలగం శ్రీనివాస్, నాగరం బాబు, పీరు నాయక్, ఉస్మాన్, కర్రె శంకర్, మసూద్, అహ్మద్, మెండ రఘు, శంకర్ రెడ్డి, హనుమండ్ల విజయ్, సనాల రవి, వెంకట్, భాస్కర్, రమేష్ నాయక్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే సూర్య నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతా

**రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):- ఉప్పల్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో త్వరలోనే భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతానని స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 42 లక్షలతో ఉప్పల్ సూర్యనగర్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఈ కాలనీల్లో 42 లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్ కుమార్ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారి సత్యనారాయణ, కాలనీ వాసులతో కలిసి పరిశీలించామన్నారు. త్వరలోనే సూర్యనగర్ నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్లు నిర్మాణం పనులు చేపడుతామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ప్రసాద్, వి వెంకటేశ్వర్లు, కృష్ణ రెడ్డి, రాజేశ్వరి, ఉషన్న, మేకల రామ్ రెడ్డి, షమీర్పేట్ హనుమంత్ రెడ్డి, రామలక్ష్మి, తుమ్మల దేవి రెడ్డి రత్నం, శంకర్, శాస్త్రి, షమీర్పేట్ రాకేష్ రెడ్డి, దీక్షిత్, సంజీవ్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ, బీమ్ సేన్, కంచమిది శ్రీనివాస్, లింగ రెడ్డి, బొడిగే మల్లేష్, వెంకటేష్ డిసి ఎం, తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన ఇరుముళ్ల మహాపడి పూజ



మొయినాబాద్, డిసెంబర్ 17(నమస్తే ఉదయం) మండలంలోని అమ్డాపూర్ లో శ్రీఅయ్యప్ప ఇరుముళ్ల మహాపడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో అయ్యప్ప మహాపడి పూజను గురుస్వాములు రాంచందర్, కుంటి వెంకట్రెడ్డిలు పూజా కార్యక్రమాన్ని గణపతి పూజను ప్రారంభించి కుమారస్వామి, అయ్యప్ప మహాపడి పూజతోపాటు ఇరుముళ్ల పూజను నిర్వహించారు. దీంతో అమ్లాపూర్ గ్రామంలో అయ్యప్ప నామస్మరణం మారుమోగింది. అయ్యప్ప స్వాములుమాలధరించడంతో వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు వేలాధి మంది పాల్గొనడంతో అమ్లాపూర్ లో అయ్యప్ప నామస్మరణతో భక్తులతో కిటకిటలాడింది.



## ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### బండారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):– ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ ని కలిశామని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరత, ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. కొన్నిపాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం కొనసాగించుటకు వంట గదుల కొరత ఉందని వివరించినట్లు చెప్పారు. కొన్ని పాఠశాలలో మరుగుదొడ్డుల కొరత ఎంపీపీస్ వెస్లీ నాచారం పాఠశాల కు నూతన భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో నూతన భవనాలకు మంజూరు చేయుట కొరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముందుగా ఈ సమస్యలను వివరించామన్నారు. వారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ బి అజిత్ రెడ్డి ని కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వారికి వివరించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మీర్ పేట్ హెచ్ బి కాలనీలో ఘనంగా ధనుర్మాస వ్రత మహోత్సవం...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మీర్పేట్ హెచ్ బి కాలనీ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):–ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో గల గోదాదేవి రంగనాయక స్వామి దేవాలయంలో రామానుజ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ధనుంజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లను శాలువాలతో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అకాడమీ నుండి రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, చారి, బాలయ్య గౌడ్, నగేష్, కత్తుల రాజ్ కుమార్, శేఖర్ గౌడ్, దుర్గయ్య తో పాటు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఐసిఏఆర్ క్రిడాలో స్వచ్ఛతా హి సేవ ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే ఉదయం)భారత ప్రభుత్వం 2014 నుండి దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ అభియాన్ను ప్రారంభించింది, ఇది భారతీయ నగరాలు, పట్టణాలు , గ్రామీణ ప్రాంతాల వీధులు, రోడ్లు మరియు మౌలిక సదుపాయాలను శుభ్రపరచడానికి ఉద్దేశించబడింది. ఈ మిషన్లో భాగంగా వ్యవసాయ పరిశోధన,విద్య శాఖ, వ్యవసాయం , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడ ప్రతి సంవత్సరం స్వచ్ఛత పఖ్వాడాను జరుపుకోవడానికి పూనుకుంది. ఈ సంవత్సరం కూడా మేము 2025 డిసెంబర్ 16 నుండి 31వ తేదీ వరకు స్వచ్ఛతా పక్షోత్సవాలను నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సూచించిన తేదీల వారీ కార్యకలాపాలను ప్రధాన కార్యాలయం, భువన్ (హయత్నగర్ పరిశోధనా క్షేత్రం), వరుణ్ (గునగల్ పరిశోధనా క్షేత్రం), క్రీడా మోడల్ విలేజ్, కెవికె, ఐ సి ఏ ఆర్ – క్రీడా దత్తత తీసుకున్న గ్రామాలలో నిర్వహించబడుతున్నాయి. కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, స్వచ్ఛతా పక్షోత్సవ కార్యకలాపాలు 2025 డిసెంబర్ 16వ తేదీన ఐసిఎఆర్–క్రీడా ప్రధాన కార్యాలయంలో రెండు పరిశోధనా క్షేత్రాలలో బ్యానర్లను ప్రదర్శించడంతో ప్రారంభించబడ్డాయి. ఐసీఏఆర్–క్రీడా డైరెక్టర్ డాక్టర్ వి. కె. సింగ్ సంస్థ సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు . ఉద్యోగులు పరిశుభ్రతను తమ దైనందిన కార్యకలాపాలలో భాగంగా స్వీకరించి, సంవత్సరం పొడవునా సంస్థ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 125 మంది పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ , స్వచ్ఛతా పక్షోత్సవానికి నోడల్ అధికారి అయిన డాక్టర్ ఆర్. నాగర్జున కుమార్, 2025 డిసెంబర్ 16 నుండి 31 వరకు జరిగే స్వచ్ఛతా పక్షోత్సవంలో చేపట్టబోయే కార్యకలాపాల గురించి ఉద్యోగులకు వివరించారు. ఈ పక్షం రోజుల్లో, స్వచ్ఛత గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో, ఐసిఎఆర్–సిఆర్ఎడిఎ దత్తత తీసుకున్న గ్రామాలలో ప్రధాన కార్యాలయం, హయత్ నగర్ రీసెర్చ్ ఫామ్ (హెచ్ఆర్ఎఫ్), గుణేగల్ రీసెర్చ్ ఫామ్ (జిఆర్ఎఫ్), సిఆర్ డిఎ మోడల్ విలేజ్, కెవికె, రంగారెడ్డి వద్ద స్వచ్ఛత అవగాహన కార్యక్రమం, పరిశుభ్రత, క్విజ్ పోటీ, చెట్ల పెంపకం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన, మురుగునీటి పారుదల మరియు నీటి మార్గాల శుభ్రపరచడం, వ్యర్థ జలాల పునర్వినియోగం, వర్మీకంపోస్ట్ గుంటల వాడకం వంటి వివిధ కార్యకలాపాలను ప్లాన్ చేస్తున్నారు. వ్యవసాయ సమాజంలో స్వచ్ఛత గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ స్వచ్ఛతా పక్షోత్సవాల సందర్భంగా, రైతుల సంక్షేమానికి బలమైన మద్దతుదారుడు , గొప్ప నాయకుడైన స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జ్ఞాపకార్థం 2025 డిసెంబర్ 23వ తేదీన కిసాన్ దివస్ (రైతు దినోత్సవం) కూడా జరుపుకోబడుతుంది.

## నేడు మైలార్ దేవ్ పల్లి, కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్/బండ్లగూడ, డిసెంబర్ 17() హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ర నిమిత్తం గురువారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పి అండ్ టీ కాలనీ ఏబిసిడి, స్పెషల్ బ్లాక్స్, విశ్వాస నగర్, మ్యాప్లే టౌన్ ఫేస్ 1, ఉదయం 10:30 నుండి 12:30 వరకు ఇబ్రహీం బాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన హైదర్ షాకోట్, కేంద్రీయ విహార్, కస్తూరిబా ప్రాంతాలు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 వరకు సాయిరాం నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సాయిరాం ఎంక్లేవ్, సాయి హర్ష కాలనీ, వికాస్ నగర్, విజేత సూపర్ మార్కెట్, ప్రగతి హోమ్స్ ప్రాంతాలలో సరఫరాల అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు

**మైలార్ దేవుపల్లిలో...**

మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో అబ్దుల్లా కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు మొగల్ కాలేజ్, అబ్దుల్లాహ్ కాలనీ, పటేల్ నగర్, హరిజన్ బస్తి, రెహమత్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్రిస్టల్ టౌన్, రెహమత్ కాలనీ, జహంగీరాబాద్, జహంగీరాబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జహంగీర్ బాద్, క్రిస్టల్ టౌన్, మిల్లత్ నగర్, లక్ష్మి కూడా ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు లక్ష్మి కూడా గణేష్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని డాన్ బాస్కో పీటర్ పరిధిలో గురువారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు ఆరే మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శిరిడి సాయి బాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంతినగర్ కమ్యూనిటీ హాల్, భారతీనగర్, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్నేహితుడా హిల్స్ సబ్స్టేషన్ ప్రజల గల ప్రాంతాలైన మిచెల్ కాలనీ, వినాయక నగర్, ఎక్సైజ్ అకాడమీ, ఖాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్పల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు కోరారు

## విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన సౌకర్యాలను కల్పించాలి




మాట్లాడుతున్న పి సయ్యాజి రావు

బుద్వేల్, డిసెంబరు 17 (నమస్తే ఉదయం) : ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) ను వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఆర్ లను వెంటనే విడుదల చేయాలని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అత్తాపూర్, ముషామహల్ యూనిట్ అధ్యక్షులు పి.సయ్యాజీరావు, కార్యదర్శి ముక్తవరపు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశాన్ని ముష్ మహల్ లో నిర్వహించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావల్సిన ఫించను ప్రయోజనాలను విడుదల చేయాలన్నారు. పీఆర్సీ, ఐఆర్ ను 30శాతానికి పెంచాలన్నారు. ఎయిడెడ్ గ్రంధాలయాలు, మార్కెటింగ్శాఖ, జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలలో రిటైర్డ్ అయిన వారికి ఈహెచ్ఎస్ ను వర్తింప చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాం త ఉద్యోగుల సంఘం నాయకులు మహ్మద్ అబ్దుల్ ఖరీం తదితరులు పాల్గొన్నారు.




స్వచ్ఛత ఫక్వాడ లో పాల్గొన్న ఆదర్శ విద్యాలయ హై స్కూల్ విద్యార్థులు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బుద్వేల్, డిసెంబరు 17 (నమస్తే ఉదయం) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) డైరెక్టర్ డాక్టర్. రామన్ మీనాక్షి సుందరం, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చిన్న బాబు నాయక్ అన్నారు. స్వచ్ఛత ఫక్వాడ కార్యక్రమంలో బాగంగా బుధవారం ఐఐఆర్ఆర్ లో రాజేం ద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాలను ధనంగా మార్చుకోవడం ఎలా అనే అంశాలను ఆయన వివరించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, ప్రతి ఒక్కరు తాము నివాసం ఉంటున్న ప్రాంతాలను శుభ్రం గా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలతో పాటు పాఠశాల అవరణను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమం లో ఐఐఆర్ఆర్ కు చెందిన జేసుదాస్, గోపినాథ్. జాగృతి, విజయ్కుమార్, పాపారావు, సువర్ణరాణి, బసవరాజు లు పాల్గొన్నారు.



ప్రమాదానికి కారణమైన కారు



ప్రమాదంలో మరణించిన దీపక్

## రోడ్డు పక్కన గుడిసెలోకి దూసుకువెళ్లిన ఇన్నోవా కారు - ఇద్దరు మృతి

బుద్వేల్, డిసెంబరు 17 (నమస్తే ఉదయం) : కారు ను వేగంగా నడిపిన డ్రైవర్ రోడ్డు పక్కన గుడిసెలో నిద్రిస్తున్న వారిపైకి దూసుకువెళ్లడంతో తండ్రి కొడుకులు మృతి చెందారు. మరొకరు గాయాలకు గురైనారు. మైలార్ దేవుపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... మద్య ప్రదేశ్ నుంచి బ్రదుకుదెరువు కోసం నగరానికి వచ్చిన ప్రభు మహారాజ్(60) కాటేదాన్ దుర్గానగర్ చౌరస్తా సమీపంలో రోడ్డు పక్కన చిన్న గుడిసె వేసుకుని అక్కడ స్వెటర్లు అమ్ముతు జీవనం సాగిస్తున్నాడు. అతనితో పాటు అతని ఇద్దరు కుమారులు దీపక్ (25), సాధునాథ్ లు కూడా ఆయనతో పాటే ఉంటున్నారు. మంగళవారం స్వెటర్ల దుకాణం మూసివేసి నిద్రపోయారు. బుధవారం తెల్లవారుజామున సంతోష్ నగర్ కు చెందిన ఇన్నోవా కారు డ్రైవర్ సయ్యద్ హుస్సేన్ శంషాబాద్ వైపు నుంచి సంతోష్ నగర్ కు వెళుతు వేగంగా కారు నడిపి దుర్గానగర్ చౌరస్తా సమీపంలో రోడ్డు పక్కన గుడిసెలోకి కారును తీసుకువెళ్లాడు. ఆ ప్రమాదం లో గుడిసెలో నిద్రిస్తున్న దీపక్ (25) అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. తీవ్ర గాయాలతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభు మహరాజ్ మరణించాడు. సాధునాథ్ కు గాయాలైనాయి. కారును నడుపుతున్న సయ్యద్ హుస్సేన్ తో పాటు కారులో ఉన్నవారిని మైలార్దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వీరందరు శుభకార్యాలలలో బౌన్సర్లుగా పనిచేస్తారని తెలిసింది. శంషాబాద్ లో జరిగిన ఓ శుభకార్యానికి బౌన్సర్లుగా వెళ్లి ఉదయం తిరిగి వస్తుండగా కారును వేగంగా నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసును మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.



ఘట్ కేసర్ గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ మల్లేష్..

## ఘట్కేసర్ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా చేయాలి

### మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 17 ( నమస్తే ఉదయం ):– ఘట్కేసర్ మున్సిపాలిటీని రెండు డివిజన్ గా చేయాలని మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ అన్నారు. బుధవారం ఘట్కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు డివిజన్ల విభజనపై అభ్యంతరం తెలుపుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ 6 వ డివిజన్ గా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ యొక్క 6 వ డివిజన్ ను 2 డివిజన్లుగా చెయ్యాలని డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం ద్వారా విన్నవించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ జిహెచ్ఎంసి ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగారం అంజయ్య, గంగారాం అంజయ్య, బొడ్డు నరసింగరావు, కడుపొల్ల రాజు. తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే ఉపసర్పంచ్ సాబ్...

## ప్రతిష్ట కోసం ఉప సర్పంచ్ పదవి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్17(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసాయి. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం సర్పంచ్, ఉపసర్పంచ్లకు ఉమ్మడిగా చెక్ పవర్ ఉంది. నిధుల వినియోగం, బిల్లులు చెల్లింపులో ఇరువురికి సమ ప్రాధాన్యత ఉన్నది. దీంతో సర్పంచ్కు దీటుగా ఉపసర్పంచ్కు ప్రాధాన్యత ఏర్పడటంతో అనివార్యంగా డిమాండ్ పెరిగింది. జిల్లాలో కేవలం సర్పంచ్ పదవులకే కాదు, ఉప సర్పంచ్ పదవుల కోసం కూడా కొందరు అభ్యర్థులు పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. ఈ ఉప సర్పంచ్ ఎన్నికలో తమకు ఓటు వేసిన వార్డు సభ్యులకు పెద్ద మొత్తంలో నజరానాలు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 258 గ్రామ పంచాయతీలకు గాను ఈనెల11న తొలివిడత, ఈనెల



14న రెండవ విడత, ఈనెల 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో మొత్తం 40 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగ 218 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించారు. గ్రామాలలో పలుకుబడి ఉండాలనే కోరిక, రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న ఆశతో ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు చాల మంది ఉప సర్పంచ్ పదవి పై గురి పెట్టారు. మహిళా అభ్యర్థులు, ఎస్సీ, ఎస్టీ అన్ రిజర్వ్ డ్ స్థానాలలో సర్పంచిగా కేటాయించిన పంచాయతీల్లో ఉపసర్పంచి పదవి కీలకంగా మారనున్నది. గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవి కోసం తనకు మద్దతుగా ఓటు వేసినందుకు గాను ఆయా వార్డు సభ్యులకు ఈ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో ఖర్చు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా ఉపసర్పంచ్ పదవి కోసం ముందస్తుగానే పావులు కదిపారు. మరి కొన్ని చోట్ల వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి బంఫర్ ఆపర్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రతిష్ట కోసం ఉప సర్పంచ్ పదవి పై గురిఉప సర్పంచ్ పదవికి కూడా గ్రామాల్లో కొంత ప్రతిష్ట ఉంటుంది. ఉప సర్పంచ్ అని పిలుపించుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఆశావహులు ఖర్చుకు వెనుకాడలేదు. దీనికి తోడు ఉప సర్పంచ్కు కూడా చెక్పవర్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఉప సర్పంచ్కు కూడా చెక్ పవర్ ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో కూడా ఉప సర్పంచ్కు చెక్ పవర్ ఉంటుందని భావించి ఈ పదవి వైపు మొగ్గు చూపుతున్నారు. ఏదైనా అవినీతి ఆరోపణలు వచ్చి సర్పంచ్ సస్పెండ్ అయితే ఉప సర్పంచ్ కీలకం అవుతారు. దీంతో ఈ పదవులకు కూడా మంచి డిమాండ్ ఉండటంతో నాయకులు రూ.లక్షల్లో ఖర్చు చేసి ఈ పదవిని పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733